impact
www.impactmeasurement.co.in

వార్త

Hyderabad - Dec 29, 2018

Page No: 9
Page Name: n.a.
Size: 237 sq. cm
AVE: INR 19,439
Type: Newspaper
Language: Telugu
Circulation: 170,000
Frequency: Daily

News monitored for: Lemon Tree Hotels
Title: Lemon Tree, United bank shares up in market

# లెమన్‌ట్రీ, యునైటెడ్ బ్యాంకు పైపైకి

**న్యూఢిల్లీ, డిసెంబరు 28:** పిఇ దిగ్గజం వార్‌బర్గ్ పింకస్‌తో జెవి ఏర్పాటుకు ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు లెమన్‌ట్రీ హోటల్స్ పేర్కొంది. జెవి ద్వారా విద్యార్థులు, ఉద్యోగులకు రెంటల్ హౌసింగ్ సౌకర్యాలను కల్పించే బిజినెస్‌లోకి ప్రవేశించనున్నట్లు తెలియచేసింది. జెవిలో వార్‌బర్గ్ పింకస్‌కు 68శాతం, లెమన్‌ట్రీకి 30శాతం వాటా ఉంటుందని తెలియచేసింది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో దాదాపు 9శాతం పెరిగి రూ.74వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.78 వరకూ పెరిగింది. జెవిలో భాగస్వామ్య సంస్థలు రూ.1500కోట్ల ఈక్విటీని తొలి పెట్టుబడిగా తీసుకురానున్నట్లు లెమన్‌ట్రీ హోటల్స్ తెలియచేసింది. యునైటెడ్ బ్యాంకు కూడా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటించిన దిద్దుబాటు చర్యల జాబితాలో ఉన్న యునైటెడ్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు కేంద్రప్రభుత్వం తాజాగా రూ.2159 కోట్ల మేర పెట్టుబడులను అదించనుంది. దీంతో ఈ షేరు ప్రస్తుతం ఎన్‌ఎస్‌ఇలో 8శాతం పెరిగి రూ.12.5వద్ద ట్రేడవుతోంది.


© Vaartha
www.vaarttha.com